### ఎస్‌ఆర్‌అండ్‌బీజీఎన్‌ఆర్ కళాశాల ప్రొఫెసర్‌కి డాక్టరేట్

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 2: ఖమ్మం ఎస్‌ఆర్‌అండ్‌బీజీఎన్‌ఆర్ కళాశాల కెమిస్ట్రీ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం.బాలకృష్ణకు డాక్టరేట్ లభించింది. ఈ మేరకు ఉస్మానియా విశ్వవిద్యాలయం అతడికి డాక్టరేట్ డిగ్రీని ప్రకటిస్తూ ఉత్తర్వు జారీ చేసినట్లు ఎస్‌ఆర్‌అండ్‌బీజీఎన్‌ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొహ్మద్ జాకిరుల్లా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓయూ కెమిస్ట్రీ విభాగ ప్రొఫెసర్ ఏ.హరిపద్మశ్రీ పర్యవేక్షణలో బాలకృష్ణ 'మోడిఫైడ్ ఎంసీఎం41 పొటెన్షియల్ కేటలిస్ట్ ఫర్ ది వాలరైజేషన్ ఆఫ్ బయోగ్లిజరాల్ టు సాల్ కెటాల్' అనే అంశంపై పరిశోధక సిద్ధాంత గ్రంధాన్ని సమర్పించారు. దీనికిగాను ఓయూ నుంచి ఆయనకు డాక్టరేట్ లభించింది. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ఆయనను అభినందించారు.

### ఎన్‌ఎంఎంఎస్‌ఎస్ దరఖాస్తుల గడువు పొడిగింపు

ఖమ్మం ఎడ్యుకేషన్, జనవరి 2: నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్స్ స్కీం పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు 2023-24 సంవత్సరానికి గాను స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 5 వరకు గడువును పొడిగించినట్లు డీఈవో సోమశేఖర శర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు నిర్ణీత తేదీలోగా నేషనల్ స్కాలర్‌షిప్స్ పోర్టల్‌లో కొత్తగా దరఖాస్తుగానీ, పునరుద్ధరణ దరఖాస్తులుగానీ అప్‌లోడ్ చేసుకోవచ్చునని సూచించారు.

### తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా వెంకటముత్యం

వైరాటౌన్, జనవరి 2 : తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్, సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా, స్టేట్ కౌన్సిలర్‌గా ఎం.వెంకటముత్యం ఎన్నికయ్యారు. ఈ నెల 1వ తేదీన తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ స్టేట్ బాడీ మీటింగ్, సంఘం, రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్.కనకచంద్రం అధ్యక్షతన హైదరాబాద్‌లోని పీఆర్‌టీయూ భవన్‌లో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవులను కట్టబెట్టినందుకు రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్.కనకచంద్రంకు, స్టేట్ సెలక్షన్ కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### గ్యాస్ వినియోగదారులకు మనవి

సత్తుపల్లి టౌన్, జనవరి 2 : గ్యాస్ ఈ-కేవైసీ కోసం వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని, ప్రస్తుతం ఆరు గ్యారెంటీ పథకాలకు ఇచ్చే సబ్సిడీపై గ్యాస్ ఇచ్చే విషయానికి ఈ-కేవైసీకి సంబంధంలేదని వెంకటేశ్వర ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుడు వందనపు సత్యనారాయణ మంగళవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ-కేవైసీకి ఆఖరు తేదీ అంటూ ఏమీలేదని, గ్యాస్ డెలివరీ బాయ్స్ వినియోగదారుల ఇళ్లకు వచ్చి ఫోన్ల ద్వారా ఈ-కేవైసీ చేయించుకుంటారని తెలిపారు.

### విద్యార్థులు కష్టపడి చదవాలి : డీఈవో

పుస్తకాలను పరిశీలిస్తున్న డీఈవో

సత్తుపల్లి, జనవరి 2 : విద్యార్థులు కష్టపడి చదివితే మంచి ఫలితాలు వస్తాయని డీఈవో సోమశేఖర శర్మ అన్నారు. పట్టణంలోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, ఎన్టీఆర్‌కాలనీ ఉన్నత పాఠశాల, పాతసెంటర్‌లోని ఉన్నత పాఠశాలలను మంగళవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. పదవతరగతి పరీక్షల షెడ్యూల్ వచ్చిందని, విద్యార్థులంతా టైంటేబుల్ ఏర్పాటు చేసుకుని పద్ధతి ప్రకారం పాఠ్యాంశాలను చదివి నూటికి నూరుశాతం లక్ష్యంగా ఫలితాలు తీసుకురావాలన్నారు. ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు సైతం విద్యార్థుల ప్రగతిని ఎప్పటికప్పుడు పరిశీలించి నూరుశాతం ఫలితాల సాధనకు కృషిచేయాలని సూచించారు. ఆయన వెంట ఎంఈవో రాములు, ప్రధానోపాధ్యాయులు సరోజిని, నాగేశ్వరరావు, శైలకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

### ఉచిత కంటి వైద్యశిబిరం విజయవంతం

సత్తుపల్లి టౌన్, జనవరి 2 : కంటి చూపు తగ్గి ఇబ్బందులు పడుతున్న వారికి రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జవహర్‌నగర్‌లోని సంఘ భవనంలో మంగళవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. విశ్రాంత ఉద్యోగులకు ఖమ్మం శరత్ ఐమ్యాక్స్ ఆసుపత్రికి చెందిన వైద్యులు పృథ్వీ, రవి కంటి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. శిబిరంలో వి.చెంచిరెడ్డి, కేశవరెడ్డి, బద్రుద్దీన్, ప్రకాశ్‌రావు, అద్దంకి వెంకటరత్నం, రామిశెట్టి సుబ్బారావు, సాంబశివరెడ్డి, మధుసూదనరాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ

సత్తుపల్లి రూరల్, జనవరి 2 : పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో అయోధ్య రాముని అక్షింతల పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. ఇంటింటికి వెళ్లి రామయ్య అక్షింతలు పంపిణీ చేయడంతో పాటు అయోధ్య రామమందిర చిత్రపటం, కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు చిక్కగుండ్ల వెంకటేశ్వరరావు, మధు, వెంకటరమణ, జూపాటి పాపారావు, అక్కల నర్సిరెడ్డి, కేవీఎస్ నాగరాజు, నీరుడు రాజేశ్, రామకృష్ణ, శారద, పద్మ, అరుణ, రాధ, కృష్ణవేణి, ప్రసన్న, భక్తులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

FLAT FOR SALE



★ కొత్తగూడెం, గౌతమ్‌నగర్ ఏరియాలలో 3 అంతస్తుల బిల్డింగ్, 1st Floor, 2nd Floor అమ్మబడును. పడమర ముఖం కొత్త డబుల్‌బెడ్ రూం ప్లాట్లు కబ్‌బోర్డ్స్ కలిగి ఉంది. బ్యాంక్ లోన్ సౌకర్యంకలదు., సెల్ : 9398923124

KMM

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

FLAT FOR SALE

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.

NT-319403-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

# గ్రామానికి ఒక్క రోజేనా..?

- 'అభయహస్తం గ్యారెంటీల' దరఖాస్తులపై ప్రజల మండిపాటు
- ఆ రోజు అందుబాటులో లేని వాళ్ల పరిస్థితి ఏంటంటూ ప్రశ్నలు
- అధికారుల నుంచి సమాధానం కరువు
- గ్రామసభల్లో కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ

రఘునాథపాలెం, జనవరి 2: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఆరు గ్యారెంటీల అభయహస్తం దరఖాస్తుల ప్రక్రియపై సవాలక్ష ప్రశ్నలు తలెత్తుతూనే ఉన్నాయి. ఒక్కో గ్రామంలో ఒక్క రోజు మాత్రమే దరఖాస్తులు స్వీకరించడమేంటని మండిపడుతున్నారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియతోనే రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిర్దేశించిన రోజున అందుబాటులో లేని వాళ్ల పరిస్థితి ఏంటంటూ ప్రశ్నలు సంధిస్తున్నారు. అయితే దీనిపై అధికారుల నుంచి సరైన సమాధానం లేకపోవడంతో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చివరికి చేసేదీమీ లేక అవకాశమున్న వాళ్లందరూ పనులు మనుకొని మరీ ప్రజాపాలన గ్రామసభలకు పరుగులు తీస్తున్నారు. గతంలో ఏ ప్రభుత్వమూ ఇలా హడావిడి కార్యక్రమాలు చేపట్టలేదని గుర్తుచేస్తున్నారు. ఆరు పథకాల అమలు కోసం చేపడుతున్న దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఒక్కో గ్రామంలో కనీసం వారం రోజులైనా చేపడితే ఉపాధి కోసం దూరాభారం వెళ్లిన వారంతా వచ్చి దరఖాస్తు చేసుకునే అవకాశం కలుగుతుందని అంటున్నారు. అయితే నిర్ణీత తేదీ నాడు గ్రామసభలో దరఖాస్తును అందచేయలేకపోయిన ప్రజలు.. కార్యక్రమ చివరి రోజైన ఈ నెల 6లోగా సంబంధిత పంచాయతీ కార్యాలయాల్లో కార్యదర్శులకు అందజేయాలని ఉన్నతాధికారులు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అది పకడ్బందీగా అమలువుందో లేదోనని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ హడావిడి ప్రక్రియలో ఈ నెల 6 వరకూ కూడా చేరుకోలేని వాళ్ల పరిస్థితి ఏంటనే ప్రశ్నకు సమాధానం లేకుండాపోయింది. కాగా, మండల వ్యాప్తంగా ప్రజాపాలన గ్రామసభలు కొనసాగుతూనే ఉన్నాయి. మంగళవారం వీ వెంకటాయపాలెం, గణేశ్వరం, రఘునాథపాలెం, చింతగుర్తి గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సభలను ఎంపీడీవో రామకృష్ణ, తహసీల్దార్ లూథర్ విల్సన్, ఎంపీవో శ్రీనివాసరెడ్డి పర్యవేక్షించారు.

2వ డివిజన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తున్న మున్సిపల్ సిబ్బంది

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

- కొనసాగుతున్న గ్రామసభలు
- పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారులు

దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

లచ్చగూడెంలో దరఖాస్తులను పరిశీలిస్తున్న ఆర్డీవో

ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరిస్తున్న జడ్పీటీసీ రామారావు

పెనుబల్లి, జనవరి2 : ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే రాగమయి అన్నారు. మంగళవారం ఏరుగట్ల గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్కినేని అలేఖ్య, సర్పంచ్ శ్యామలాదేవి, ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, స్పెషల్‌ఆఫీసర్ శ్రీనివాసులు, తహసీల్దార్ ప్రతాప్, మట్టా దయానంద్, సీతారామారావు, రామకృష్ణ, రామారావు, ఎస్.కే.కరీముల్లా పాల్గొన్నారు.

### ఆరు గ్యారెంటీ అందజేస్తాం..

సత్తుపల్లి టౌన్, జనవరి 2 : అర్హులైన ప్రతిఒక్కరికీ ఆరు గ్యారెంటీల పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. పట్టణంలోని 10, 19 వార్డుల్లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. నియోజకవర్గంలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు.

### పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

తల్లాడ, జనవరి 2 : ఆరు గ్యారెంటీల పథకాలకుదరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రాగమయి అన్నారు. ముద్దునూరు, కేశవాపురం, తల్లాడలో మంగళవారం నిర్వహించిన గ్రామసభల్లో ఆయన మాట్లాడారు.

### గ్రామసభలను సందర్శించిన ప్రత్యేకాధికారి

కారేపల్లి,జనవరి 2:మండల పరిధిలోని పోలంపల్లి,తొడిదలగూడెం, బోటితండా, బాజుమల్లాయిగూడెం, గిద్దెవారిగూడెం, వెంకిట్యాతండా గ్రామ పంచాయతీలలో మంగళవారం ప్రజాపాలన గ్రామసభలు జరిగాయి.వైరా నియోజకవర్గ ప్రత్యేకాధికారి అజయ్‌కుమార్ గ్రామాల్లో జరుగుతున్న గ్రామసభలను సందర్శించారు.ధరఖాస్తుల స్వీకరణలో అధికారుల పనితీరు గురించి ప్రజలను అడిగితెలుసుకున్నారు. సభ వేదిక వద్దకు వచ్చే దరఖాస్తుదారులకు పంచాయతీశాఖ కల్పించిన సౌకర్యాలను పరిశీలించి పలు సలహాలు,సూచనలు చేశారు.

### గ్రామసభల్లో సమస్యలకు పరిష్కారం లభించాలి

కూసుమంచి, జనవరి 2: గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న గ్రామసభల్లో ప్రజల సమస్యలకు పరిష్కారం లభించాలని ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని పెరికసింగారం గ్రామంలో మంగళవారం జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. గ్రామసభకు రాని వారు కంగారు పడొద్దని స్పష్టం చేశారు. గ్రామసభలో ఎంపీడీవో రమాదేవి, చేగొమ్మలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ సంపత్ కుమార్, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### అమలుకు నడుం బిగించాలి : ఎమ్మెల్యే

వైరారూరల్, జనవరి 2 : కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుకు నడుం బిగించాలని ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. అష్ణగుర్తిలో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తొలుత నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

### ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలి

చింతకాని, జనవరి 2: ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా దరఖాస్తులు స్వీకరించాలని ఖమ్మం జిల్లా వ్యవసాయశాఖ ఏడీ, మండల ప్రత్యేకాధికారి సతీశ్ అన్నారు. మంగళవారం మండలంలోని 4 పంచాయతీల్లో జరిగిన గ్రామసభల్లో మొత్తం 1456 దరఖాస్తులు అందాయని ఎంపీడీవో తేళ్లూరి శ్రీనివాసరావు, తహసీల్దార్ ఎన్ రమేశ్ తెలిపారు. తిమ్మినేనిపాలెం, మత్కేపల్లి నామవరం, లచ్చగూడెం, చింతకాని గ్రామాలను ప్రత్యేకాధికారి సతీశ్ సందర్శించారు.

### అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి ..

వేంసూరు, జనవరి 2 : ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారు తమ దరఖాస్తులను పూర్తిచేసి అధికారులకు అందించాలని ఆర్డీవో అశోక్‌చక్రవర్తి అన్నారు. లచ్చగూడెం, బీమవరం, కల్లూరుగూడెం, దుద్దుపూడి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభల్లో ఆయన మాట్లాడుతూ దరఖాస్తులు పూరించేందుకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తుదారుడి వివరాలను పొందుపర్చాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పగుట్ల వెంకటేశ్వరరావు, తహసీల్దార్ రాజు, డీటీ కరుణశ్రీ, ఎంపీడీవో రమేశ్, ఎంఈవో రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### సభలను సద్వినియోగం చేసుకోవాలి

మధిర, జనవరి 2: అభయహస్తం ప్రజాపాలన గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత పేర్కొన్నారు. మంగళవారం మున్సిపాలిటీలోని 10, 13, 20 వార్డుల్లో జరిగిన ప్రజాపాలన గ్రామసభలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల అమలు కోసం ఒకే దరఖాస్తు స్వీకరిస్తున్నారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మల్లాది వాసు, బిక్కి అనిత, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ మేనేజర్, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

### మధిర రూరల్...

మధిరరూరల్, జనవరి 2: ఇందిరమ్మ అభయహస్తం 6 గ్యారంటీ స్కీం పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మెండెం లలిత పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఇల్లూరు పంచాయతీలో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ కోట రామారావు, ఎంపీడీవో సిలార్‌సాహేబ్, పత్తెపరుపు సంగయ్య, జవ్వాజి వాణీ, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

### ప్రజలందరికీ అందాలి : జడ్పీటీసీ

సత్తుపల్లి రూరల్, జనవరి 2 : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలందరికీ అందేలా చూడాలని జడ్పీటీసీ కూసంపూడి రామారావు అన్నారు. మంగళవారం ఆయన రుద్రాక్షపల్లి గ్రామసభలో మాట్లాడిన అనంతరం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

### కొనసాగుతున్న ప్రజాపాలన..

ముదిగొండ, జనవరి 2: మండలంలోని కమలాపురం, గంధసిరి, మాధాపురం, యడవల్లి గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామసభలో అధికారులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. నాలుగు గ్రామాల్లో 3895 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటివరకూ 16 గ్రామాల్లో 9,234 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

### ఎర్రుపాలెం..

ఎర్రుపాలెం, జనవరి 2: మండల వ్యాప్తంగా ప్రజాపాలన గ్రామసభలు కొనసాగుతున్నాయి. మంగళవారం మండల పరిధిలోని చొప్పకట్లపాలెం, పెగళ్లపాడు, మామునూరు, తెల్లపాలెం గ్రామాల్లో గ్రామసభలు జరిగాయి. గ్రామసభల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం

**రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి**

ఖమ్మం రూరల్, జనవరి 2: వంద రోజుల్లో అభయహస్తం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మంగళగూడెంలో జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే రెండు హామీలను అమలు చేశామన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ గౌతమ్, అడిషనల్ కలెక్టర్ సత్యప్రసాద్, జడ్పీ సీఈవో అప్పారావు, డీపీవో హరికిషన్, పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ కొండపల్లి శ్రీరాం, మండల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, ఎంపీడీవో రవిందర్‌రెడ్డి పాల్గొన్నారు.

**మద్దులపల్లి మార్కెట్ నిర్మాణాలపై క్షేత్రస్థాయి పరిశీలన**

మండలంలోని మద్దులపల్లిలో నిర్మాణదశలో ఉన్న వ్యవసాయ మార్కెట్ పనులను మంత్రి పొంగులేటి క్షేత్రస్థాయిలో కలెక్టర్ వీపీ గౌతమ్‌తో కలిసి పరిశీలించారు. మార్కెట్ యార్డు ప్రాంగణం మొత్తం కలియతిరిగారు. పనులు, యార్డు వైశాల్యం, ఇతర సౌకర్యాలను నిశితంగా పరిశీలించారు అనంతరం నూతన మార్కెట్ బ్లూప్రింట్‌ను పరిశీలించారు. ఆర్డీవో గణేష్, మార్కెటింగ్‌శాఖ ఈఈ లక్ష్మణ్‌గౌడ్, డీఈ కమలాకర్‌రెడ్డి, ఏఈ సుబ్బారావు, సర్పంచ్ కర్లపుడి సుభద్ర, తహసీల్దార్ రామకృష్ణ, ఆర్‌ఐ ప్రసాద్, విద్యుత్ శాఖ ఏఈ క్రాంతిసిన్హా , వ్యవసాయశాఖ ఏడీఏ విజయచంద్ర, శ్రీనివాసరెడ్డి, రాయల నాగేశ్వరరావు, నిరంజన్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

**రోడ్డు ప్రమాద బాధితులపై మంత్రి ఔదార్యం**

తిరుమలయపాలెం పర్యటన ముగించుకొని తిరిగి వస్తుండగా చింతపల్లి వద్దకు చేరుకునే సమయంలో యువకులు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. మంత్రి వెంటనే కాన్వాయ్‌ను ఆపి క్షతగ్రాతులకు ధైర్యం చెప్పి అంబులెన్స్‌లో ఖమ్మం పంపించారు.

### మాటను నిలబెట్టుకుంటాం..

తిరుమలాయపాలెం, జనవరి 2: ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని, ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటామని పొంగులేటి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన ప్రజాపాలన సభలో ఆయన మాట్లాడారు. గ్యారంటీలను అమలు చేసేందుకే దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 1,34,000 కుటుంబాలు ఉన్నాయని, ఇప్పటికే 1,26,000 దరఖాస్తులు పంపిణీ చేసినట్లు వివరించారు.

### ఇళ్ల స్థలాలకై జర్నలిస్టుల వినతిపత్రం

అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు, అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరుతూ మండల జర్నలిస్టులు మంత్రి పొంగులేటికి వినతిపత్రం సమర్పించారు. బచ్చోడు కేంద్రంగా నూతన మండలాన్ని ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎంఎల్ ప్రజాపంథా) జిల్లా నాయకులు తిమ్మిడి హనమంతరావు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.

మార్కెట్ యార్డులను పరిశీలిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### ఆరు గ్యారెంటీలు ఇచ్చి తీరుతాం..

కూసుమంచి(నేలకొండపల్లి)జనవరి 2: కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కూసుమంచి మండలం ముత్యాలగూడెం, నేలకొండపల్లి మండలం మంగాపురంతండా మంగళవారం జరిగిన ప్రజాపాలన గ్రామ సభలో మంత్రి మట్లాడుతూ.. పాలకులం కాకుండా సేవకులంగా ఉంటామన్నారు.

### సంక్రాంతి లోపు క్యాంపు కార్యాలయాన్ని సిద్ధం చేయాలి

కూసుమంచిలోని మంత్రి అధికారిక క్యాంపు కార్యాలయం మరమ్మతులను సంక్రాంతి లోపు పూర్తి చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.

# పేదలకు ఎంపీ నామా ఆర్థిక చేయూత

మామిళ్లగూడెం, జనవరి 2: బీఆర్‌ఎస్ లోక్ సభా పక్ష నేత, ఎంపీ నామా నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించింది. ఖమ్మం కవిరాజ్‌నగర్‌కు చెందిన కోట మంగమ్మకు రూ.1.50 వేలు, కారేపల్లికి చెందిన కొనకండ్ల స్వాతికి రూ.1.50 లక్షల విలువైన ఎల్వోసీ చెక్కులను మంగళవారం క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో తాళ్లూరి జీవన్‌కుమార్, క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్, దామ వీరయ్య, జిల్లా టెలికం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రియాదవ్, దిశ కమిటీ సభ్యురాలు చింతలర్యు లక్ష్మి, నామా సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు పాల్గొన్నారు.

చెక్ అందిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

మామిళ్లగూడెం, జనవరి 2: తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ ఉద్యమకారులు ప్రభుత్వాన్ని కోరారు. మయూరి సెంటర్‌లోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద విద్యార్థి ఉద్యమ నాయకులు రడం సురేష్‌గౌడ్, లింగనబోయిన సతీష్ ఆధ్వర్యంలో మంగళవారం ఉద్యమకారుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యమకారులకు ప్రభుత్వం 250 చదరపు గజాల స్థలం ఇస్తున్నట్లు ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు.

**నిరుద్యోగ కళాకారులను ఆదుకోండి**

తెలంగాణ సాధన కోసం గోసి గొంగడి వేసి, కాలికి గజ్జ కట్టి, డప్పు సంకన వేసుకుని ఆడిపాడిన నిరుద్యోగ కళాకారులను ఆదుకోవాలని కళాకారులు ప్రభుత్వాన్ని కోరారు. కొచ్చర్ల గురవయ్య, పోలూరి రాము, గుడిపల్లి పుల్లారావు, గంట వీరభద్రం, కాలంగి లలిత, ఆరెంపుల సతీశ్, కొండమీద మహేశ్, పాగి గంగాధర్, కర్ర పుల్లయ్య, పాత కోటి నరసింహారావు, తాళ్లపల్లి మనోజ్, పేరాల నాగేశ్వరరావు, పెద్దపాక విజయ్, అద్దంకి నరసింహరావు, పక్రుదిన్, నారటి చంద్రమోహన్ రావు, పత్తిపాటి లక్ష్మీకాంతమ్మ తదితర కళాకారులు పాల్గొన్నారు.


అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారులు

## క్రైం కార్నర్

### నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడి

కూసుమంచి, జనవరి 2: రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంచుకుంటే అధిక దిగుబడి వస్తుందని, ప్రతీ రైతు మంచి కంపెనీ విత్తనాలను ఎంపిక చేసుకొని లాభాలు పొందాలని ఎన్‌ఆర్‌ఐ సీడ్ ప్రెసిడెంట్ సాంబశివరాలు అన్నారు. పోచారంలో మంగళవారం రైతుల మిర్చిపంటను వారు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు.

### ఇంటింటికీ దరఖాస్తుల అందజేత

పెనుబల్లి, జనవరి 2 : ప్రజాపాలనకు ఒకరోజు ముందుగా అధికారులు దరఖాస్తులను కార్యదర్శి ఎం.వీ.కే.ప్రసాద్‌తో కలిసి సర్పంచ్ తావునాయక్ మంగళవారం అందజేశారు. ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందాలన్నారు. కార్యక్రమంలో ఎస్.కే.గౌస్, తేళ్లూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

### అనాథలకు అన్నదానం

కొణిజర్ల, జనవరి 2 : అన్నం సేవా ఫౌండేషన్ వారి సేవా సదనంలో మతిస్థిమితం లేని అనాథ దివ్యాంగ, వయోవృద్ధులకు కొణిజర్లకు చెందిన యాసా శాంతమ్మ, లక్ష్మీనర్సయ్య జ్ఞాపకార్థం వారి కుమార్తె పకిడిగుమ్మల సరస్వతి, అల్లుడు శ్రీనివాస్ దంపతులు మంగళశారం అన్నదానం చేశా రు.

### అభయాంజనేయస్వామి ఆలయంలో ..

మధిరరూరల్, జనవరి 2: మండల పరిధిలోని ఆత్కూరు గ్రామ సమీపంలో అభయాంజనేయస్వామి ఆలయంలో దాతలు మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు, మధులత దంపతులు, ఖమ్మంపాటి శ్రీనివాసరావు, నాగలక్ష్మి దంపతుల వితరణతో అనాథలు, యాచకులు, భక్తులకు అన్నదానం నిర్వహించారు.

### రాజేశ్వరి మృతికి నివాళి

ఎర్రుపాలెం, జనవరి 2: మండలంలోని జమలాపురం మాజీ జడ్పీటీసీ అంకసాల శ్రీనివాసరావు సతీమణి రాజేశ్వరి మంగళవారం అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న జడ్పీ చైర్మన్ కమల్‌రాజు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. మాజీ ఏఎంసీ చైర్మన్లు చావా రామకృష్ణ, చిత్తారు నాగేశ్వరరావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, నాయకులు యన్నం శ్రీనివాసరెడ్డి, సంక్రాంతి కృష్ణారావు, కిశోర్‌బాబు, షేక్ హుస్సేన్, భాస్కర్, సుదీర్ తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

### ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

వైరాటౌన్, జనవరి 2 : వైరా చెరువు కట్ట వద్ద కొలువుదీరిన శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ నాయకులు ఎమ్మెల్యేను సన్మానించారు.

### నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

తల్లాడ, జనవరి 2 : పినపాక ఫీడర్‌లో మరమ్మతుల దృష్ట్యా రెడ్డిగూడెం, మంగాపురం, గొల్లగూడెం, అంబేద్కర్‌నగర్ గ్రామాల్లో బుధవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు.

### బాధితురాలికి పరామర్శ

తల్లాడ, జనవరి 2 : మట్టమ్మ హోటల్ నిర్వాహకురాలు సరికొండ రమణమ్మను ఎస్సీ కార్పొరేషన్ మాజీచైర్మన్ పిడమర్తి రవి మంగళవారం పరామర్శించారు. ఇటీవల రమణమ్మ ప్రమాదవశాత్తు కిందపడడంతో కాలుకు గాయమైంది. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

### నేడు జిల్లాలో 116 ప్రదేశాల్లో గ్రామసభలు : కలెక్టర్ వీపీ గౌతమ్

మామిళ్లగూడెం, జనవరి 2: ప్రజాపాలన ఐదో రోజు బుధవారం జిల్లాలో 21 మండలాలు, నాలుగు మున్సిపాలిటీల పరిధిలోని 116 ప్రదేశాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ వీపీ గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు గ్రామ సభలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

### విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంచేలా కృషి చేయాలి

ఎర్రుపాలెం, జనవరి 2: విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలు పెంచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో వై.ప్రభాకర్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లాస్థాయి ఎఫ్ఎల్ఎన్, ఉన్నతి ప్రోగ్రాం తనిఖీ అధికారులు మండలంలోని బనిగండ్లపాడు, మీనవోలు, ఎర్రుపాలెం, రేమిడిచర్ల గ్రామాల్లో 4 ఉన్నత, 4 ప్రాథమిక పాఠశాలలను పరిశీలించారు. అనంతరం మండల వనరుల కేంద్రంలో ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో ఎంఈవో ప్రభాకర్ రివ్యూ సమావేశం నిర్వహించారు. రెండు టీంలుగా పాఠశాలలను తనిఖీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌పీలు, మండల నోడల్ ఆఫీసర్లు బీ.మురళీమోహన్, వివిధ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### గొల్లెనపాడు ప్రజాపాలన కార్యక్రమం

వైరారూరల్, జనవరి 2 : వైరా మండలం గొల్లెనపాడు గ్రామంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మండల, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

### డీడబ్ల్యూవో కార్యాలయంలో న్యూఇయర్ వేడుకలు

ఖమ్మం వ్యవసాయం, జనవరి 2: జిల్లా సంక్షేమశాఖ కార్యాలయంలో ఐసీడీఎస్ ఉద్యోగులు న్యూయర్ వేడుకలు జరుపుకున్నారు. సమీకృత కలెక్టరేట్‌లోని డీడబ్ల్యూవో కార్యాలయంలో మంగళవారం ఐసీడీఎస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కత్తుల రవి ఆధ్వర్యంలో డీడబ్ల్యూఓ సుమను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.